చీకటిపడింది... అన్ని ఇళ్ళల్లోనూ దీపాలు వెలిగించారు...... వంటగదిలో కూతురు రాధిక, చంటి తమ్ముడ్ని ముద్దుగా కూర్చోపెట్టుకొని అన్నం పెడుతూండగా— శ్యామలాంబ వీధి గుమ్మంలో నిల్చుని—భర్త శ్రీహరిరావు రాక కోసం ఆదుర్దాతో యెదురు చూస్తోంది. ఆవిడ కళ్ళు అనుతున్న ఫర్లాంగు దూరం వరకూ దృష్టిని పంపుతున్నాయి. కానీ అతడి దర్శనం మాత్రం అవటం లేదు.


అప్పటికి అరగంట పైచిలుకు నుంచి శ్యామలాంబ భర్తరాక కోసం యెదురుచూస్తోంది. ఆమెకు ముప్ఫై అయిదు సంవత్సరాల వయస్సుంటుంది. అవును! ఏళ్ళ ఆదుర్దాలు వాళ్ళకుంటూంటాయి. అందులో భర్త ప్రత్యేక పనిమీద వెళ్ళినప్పుడు— ఆడవాళ్ళయి యింట్లో వుంటే మట్టుకు మనస్సు తిన్నగా వుంటుందా!


ఇంట్లో గోడగడియారం ఏడు గంటలు కొట్టింది "అబ్బా! అప్పుడే ఏడయింది. అటునుంచి వచ్చే బండివెళ్ళి పావుగంట దాటింది. ఇంకా ఆయన రాలేదేమిటి చెప్మా"—అనుకొన్న శ్యామలాంబ దృష్టి ఓసారి గతంమీదకు వెళ్ళింది.

అవును! రెండు నెలలనుంచి తాను పోరు పెట్టగా, పోరు పెట్టగా మంచిది చూచుకొని ఆయన యీ వుదయం కదిలారు. అక్కడ యేం జరిగిందో యేమో! తాయారమ్మగారి అమ్మాయి శ్రీలక్ష్మి సకువనంగా తాను ప్రత్యేకంగా తీసుకువచ్చింది కూడా!

తమకు సంతానం రాధికా, చిన్న కుర్రాడు కృష్ణాను. భగవదనుగ్రహంవల్ల యేదో యింత ఆస్తీ, స్వగృహం వుండటంవల్ల ఆర్థిక యిబ్బందులు తమ కుటుంబానికి లేవు. ఎటు వైపునా కూడా తమకు పెద్దవాళ్ళు లేరు. రాధికకిప్పుడు పన్నెండో యేడు జరుగుతోంది. కృష్ణకు మూడో ఏడు. అందువల్ల వాడ్ని గురించి ప్రస్తుతం చింతలేదు. ఈ రోజుల్లో రాధిక వయస్సు—పెద్ద వయస్సు కాకపోయినా తాము స్వతహాగా చాదస్తులవటంవల్ల—ముద్దుగా పెద్దమనిషవకుండానే దాని వివాహం జరిపించాలనుకుంటున్నారు.

తమకు బయలుదేరిన యీ తలంపులకు తోడుగా—రెండు నెలల క్రితం ఓ వివాహ సందర్భంలో, రాజమంద్రం వెళ్ళిన తమ దంపతులు తిరిగివస్తూ, నిడదవోలు స్టేషనులో బండిదిగి, తణుకు లైనుకుమారుతూంటే వుహారయిన యిద్దరు కుర్రవాళ్ళు తమ వాళ్ళతో తమ కళ్ళకు తటస్థపడ్డారు. దైవనిర్ణయం యేలా వుంటుందో కానీ—ఆ కుర్రవాళ్ళిద్దరూ తనకే కాదు... తన భర్తకూ, చివరకు రాధికకు కూడా యిట్టే నచ్చేశారు. ఇద్దరు కుర్రాళ్ళకు పదహారు సంవత్సరాలు పై








చిలుకు వుంటాయి. ఓ కుర్రాడిది గుండ్రముఖం; మరోడిది కోల; ఆ యిద్దరు పిల్లలూ అన్నదమ్ముల బిడ్డలట! ఇంటిపేరు శ్రీమంతం వారట! తాడేపల్లిగూడెం వాళ్ళ స్వగ్రామమట! ఆస్తిపాస్తులు బాగా వున్నాయట!

రెండు ప్లాటుఫారములమీదకూ యెదురుగా గుడ్సులు వస్తూండటంవల్ల తమ బళ్ళు చాలాసేపాగాయి. ఆ అవకాశాన్ని పురస్కరించుకొని, కుర్రవాళ్ళమీద దృష్టిపెట్టుకొన్న ఆయన వాళ్ళ దగ్గరకు వెళ్ళి — వాళ్ళ సన్నిహితులయిన వాళ్ళతో. తల్లిదండ్రులు మాత్రం కాదు.) యేవో లోకాభిరామాయణం మాటలు మాట్లాడి, పిల్లవాళ్ళిద్దర్నీ పలకరించి సంతృప్తి వెల్లడించారు. తానేమా తక్కువ తిన్నదికి కూతురు రాధికకు ఆ కుర్రవాళ్ళను చూపించి "ఏమమ్మా! వాళ్ళు బాగున్నారా"— అని అడిగింది. రాధిక ముఖంలో తృప్తివెల్లడిస్తూ, సిగ్గుతో వాళ్ళకేసి చూస్తూ "ఛా...పో... అమ్మా"- అంది. నిజం చెప్పద్దూ! అప్పట్లో తనలో తాను వాళ్ళిద్దరిలో యెవరో ఒకళ్ళు తన అల్లుడయితే బాగుండుననుకొంది. ఏదో మిషతో కుర్రవాళ్ళిద్దరూ... తమ పరిసరాల్లోకి వచ్చి రాధికను చూశారు కూడా! తనకు వచ్చే సిగ్గయింది... వాళ్ళ వాళ్ళు కూడా దూరాన్నుంచి తమ వయిపు చూశారు. భర్త తన దగ్గరకు తిరిగి వచ్చి వాళ్ళ వివరాలన్నీ చెప్పగా విని చాలా సంతోషించింది. అన్నిటికంటె ముఖ్యంగా పెళ్ళి మాటలు సాగటానికి తమ కులగోత్రాలు కుదిరాయి. శ్రీమంతం వారి రెండు కుటుంబాలకూ పాతిక యెకరాల పొలం, మంచి కేషూ, ఉద్యోగాలూ వుండగా మరి లోటేమిటట? ఇద్దరు కుర్రవాళ్ళూ కాకినాడ కాలేజీలో యింటరు సీనియరు చదువుతున్నారట!"

"కుర్రవాళ్ళిద్దరూ నాకు నచ్చారు గాని; స్వయంగా చూశారు కనుక మీకూ నచ్చి వుంటారు... ఇందులో యే సంశయం కుదిరితే మనం అదృష్టవంతులమే... ఓ పారి తాడేపల్లిగూడెం వెళ్ళి స్వయంగా వాళ్ళతో మాట కలిపి వస్తేసరి"—అన్నారాయన. తామింటికి తిరిగి వచ్చాక రెండు మాసాల కాలం దొర్లింది. ఈ మధ్య శ్రీమంతం వాళ్ళ గురించి అవసర సేకరణ అంతా చేసి, తృప్తి వెల్లడించి "ఇద్దరన్నదమ్ములూ కవలలు కారు కానీ - అన్నీ వాళ్ళకలా అమిరాయి! అన్నదమ్ములయిన నారాయణమూర్తిగారూ, సూర్యప్రకాశంగారూ ఉద్యోగస్థులే! ఇద్దరికీ మంచి పొలం వుంది... మంచి ఆదాయం వుంది. ఇంతకీ మన అదృష్టం' - అంటూంటే - అమృత ఘడియలుదాటి పోతున్నట్లుగా తాను బాధపడుతూ, విసుగ్గా: "అలా మీనమేషాలు లెక్కపెట్టు



మహాశివరాత్రికి కోటప్పకొండ ఆరోహిస్తున్న తీర్థప్రజ.

# ఏది మంచిశకునం?

కుంటూ — కబుర్లతో కాలక్షేపం చేస్తుండేవి ... ఎవళ్ళో తన్నుకుపోతారు" — అంది. ఆయన ముసి, ముసి నవ్వుతూ: "అందుకనే యెల్లుండి కూడాం ప్రయాణం" అన్నారు. ఆ ఎల్లుండి యీ రోజు వచ్చింది. తన కోరిక ప్రకారం జరగబోతున్నందుకు మురిసిపోతూ — యెటువంటి విఘ్నం యేర్పడకుండా వుండటం కోసం మున్నుంచీ జాగ్రత్త ప్రవర్తిస్తోంది. తను ఎంపతులను శకునాల చాదస్తం వుంది. అందులోనూ తెంపది ఓడాసి హెచ్చు తనకు పిచ్చి నమ్మకాలుంటూంటాయి. అలాంటి ఆమాన తాదే పలికూడేం ఒకరోజు దేశాంతం — తమ యింటికి నాలుగిళ్ళవతల వున్న తాయారమ్మ కూతుర్ని శ్రీలక్ష్మిని శకునంగా యెదురు రానే ఏర్పాటు చేసింది ... ఈ మార్గానికి యెడమవైపు మార్గం రైలుస్టేషనుకు దగ్గర దయినా — ఆయన శ్రీలక్ష్మి శకునం కోసం — తన యిష్ట ప్రకారం నడిచారు. కొత్తగా యీ వూళ్ళో — తమ పేటలో దిగిన తాయారమ్మ కూతురు శ్రీలక్ష్మికి శకునాల పిల్ల అనే పేరు వుంది. అవకాశం లభించినప్పుడల్లా ఆవిడ తన కూతురు శకున ఫలితాలగురించి కథల్లో కథలుగా చెబుతూంటుంది. ఎటువంటి క్లిష్ట కార్యమైనా — ఆ అమ్మాయి శకునంగా వచ్చినపక్షంలో అనుకూలంగా పరిష్కారమవుతుందని తాయారమ్మ తరుచుగా చెబుతూండటంవల్లనే — స్టేషనుకు దగ్గరదారయిన — తమయింటికి ఎడమవైపు నుంచి పోతురాజు నీళ్ళకావిడితో వస్తున్నా తాను నిర్లక్ష్యం చేసింది.

అటువంటప్పుడు... తా నిప్పుడు శకున ఫలితంకోసం—భర్త రాకకోసం ఎదురుచూస్తే తప్పేం వుంది?

శ్యామలాంబ ఇలా ఆలోచిస్తూండగానే రాధిక అన్నం పెట్టిన తమ్ముడు కృష్ణ చేయి పడిగి వీధిలోకి తీసుకువచ్చి, వందగజాల దూరంలో వస్తున్న తండ్రిని చూసి: "అమ్మోయ్! నాన్న వస్తున్నాడే"—అంది.

"ఆ...శుభవార్త మోసుకొని" ... అని నవ్వింది, దృష్టిని భర్తవైపుకు త్రిప్పి, ముసి ముసి నవ్వుతూ శ్యామలాంబ. "ధా...ధో అమ్మ"—అని రాధిక తమ్ముడితో—దాపతో వీధి అరుగుమీదకువెళ్ళి కూర్చుంది. చేతులో యేవో రెండు పెద్దపెద్దపొట్లాలతో, శ్రీహరిరావు నవ్వుముఖంతో వీధి అరుగుయెక్కాడు. అతడు నాలుగో పడిలో పడినా — పుష్టిగా వుంటాడు.

ఈలోగా శ్యామలాంబ వికసించిన వదనంతో, లోపలకువెళ్ళి, హడావిడిగా చెంబుతో నీళ్ళతో తిరిగి వచ్చింది.


శ్రీహరిరావు చేతులో పొట్లాలు భార్య చేతులోవుంచి, ముసి, ముసి నవ్వుతూ కాళ్ళూచేతులూ కడుక్కొని వసారాలోకి వచ్చాడు. భార్య కాళ్ళు తుడుచుకోటానికి తుండు తెచ్చి యివ్వగా అతడు అక్కడే వున్న పడకకుర్చీలో కూర్చొని తుడుచుకుంటూ, మందహాసంతో భార్యకేసిచూశాడు.

'ఏమిటివి ఏం చేసుకు వచ్చారూ? ఇంతకీ కాయా? పండా?

శ్రీలక్ష్మి శకునంగా వచ్చింది కాబట్టి అది పండే" శ్యామలాంబ ముసి, ముసినవ్వుతూ నిల్చొనే భర్తకేసి చూసింది.

"అవునవును...ఆ అమ్మాయి నోసారి పిలవాలి' శ్రీహరిరావు సమాధానం భార్యకు నచ్చలేదు.

"ఇంతకీ పండన్నమాటేనా"—



దాక్షారామ భీమేశ్వరా

ఫోటో: ఎ.

"పంపబోతున్నా కాబట్టి"

"అంటే"—

"అంటే"—శ్రీహరిరావు తిరిగి తలూపాగా నవ్వాడు. విషయం తెలుసుకువచ్చిన వాళ్ళ ఆగుర్ధాకం అంటే- తెలుసుకోతలచిన వాళ్ళకు యెక్కువగా వుంటటం సహజం కదా!

"దయవుంచి అలా డొంకతిరుగుడుగా మాట్లాడకండీ'—శ్యామలాంబ ప్రాధేయపూర్వకంగా భర్తకేసి చూసింది.

"ఇద్దరు పెళ్ళికొడుకులూ మనకళ్ళల్లో పడ్డారు ఇద్దరూ నునవువచ్చారు. మన యింట్లో వున్నది ఒక్కగానొక్క అమ్మాయే ఏంకి?"


"అయితే"—శ్యామలాంబ భర్తకేసి యాగాదిగా చూసింది.

"వాళ్ళ తల్లిదండ్రులిద్దరూ కూడా వచ్చారు. నారాయణమూర్తిగారెంతో మంచివాడు, సూర్యప్రకాశంగారూ అంతే! ఈ వేళ ఏదో పనిమీద కాకినాడనుంచి వచ్చిన వాళ్ళ కుర్రవాళ్ళనూ తిరిగి చూడటం జరిగింది వాళ్ళెంతో వినయవిధేయతలు కల వాళ్ళనుకున్నావ్! ఇద్దరూ యింటరు పీయుసి చదువుతున్నారు నాకు వాళ్ళ గురించి తెలిసిన ఇన్ఫరమేషనంతా కరక్టు. కుటుంబాలు వేరయితేనేం — ఆ పుల్ల క్రింద వుంటూంటాయి వాళ్ళమాటలు" "ఇంతకూ మీరు తాడేపల్లిగూడెం వెళ్ళి నేను కు వచ్చిందెమిటి? ఏ కుర్రవాడ్ని ఎన్నిక చేసుకున్నారూ?"...శ్యామలాంబ మాటల్లో కొంచెం విసుగుదల కనిపించింది. ఇది



...యంలో నందీశ్వరుడు.

...వి. వి. నరసింగరావు, కర్నూలు.



కోటప్పకొండవద్ద శివరాత్రి ప్రభలు

ఫొటోలు: జి. జస్టిన్, మద్రాసు.

కరలా విన్నా, తెలిసివున్న మాటలే ఆయన చెబుతున్నాడు.


"నేను వూళ్ళో దిగగానే కనిపించింది నారాయణమూర్తిగారు! అందువల్ల వాళ్ళ అబ్బాయి గురించే ముచ్చటగా మాటాడటం జరిగింది"

"అంటే ఆ కోలముఖం అబ్బాయా?'—శ్యామలాంబకు వుంకువ ఆ కోల మొఖం కుర్రవాడిమీద వుండటంవల అలా అంది. కాని శ్రీహరిరావు: "ఉహూఁ.. ఆ గుండ్రముఖం అబ్బాయి. రాజేశ్వర రావు... అతడే నారాయణమూర్తిగారి అబ్బాయి! అయినా.. వాళ్ళిద్దరిలో యెవరో వొకళ్ళను కోన్నాం.. కానీ ఫలానా కుర్రవాడు కావాలనుకోలేదుగా..." అనటంతోటే ఆమె నీళ్ళుకారిపోయి. "మ్చ్.. నాకు ఆ కోల ముఖం అబ్బాయి నచ్చాడు" అనేసింది.

"నాకే గుండ్రముఖం అబ్బాయే నచ్చాడు... అందుకని ఆ కుర్రవాడి తండ్రితో మాట్లాడేశాను... అయినా నీ పిచ్చిగాని — యిద్దరూ ఒకయీడు కుర్రవాళ్ళే కదా! ఒకే తరగతి చదువుతున్నారు. ఒకేలాగ వుంటారు. అటువంటప్పుడు గుండ్రముఖం, కోలముఖం గురించి ఆలోచించటం యెందుకు చెప్పు?"—శ్రీహరిరావు బాధతో భార్యకేసి చూటంతోటే శ్యామలాంబ లొంగిపోయి: "సరే లెండి! ఇంతకీ అక్కడ జరిగిందేమిటో"ని అడిగింది.

"కోలముఖం అబ్బాయి పేరు... రాఘవరావు. అతడు సూర్యప్రకాశంగా రబ్బాయి. నాకు ముందుగా నారాయణమూర్తిగారు కనిపించినప్పుడు — సూర్యప్రకాశంగారి అబ్బాయిగురించి మాట్లాడటం యేలా జరుగుతుంది చెప్పు?"...శ్రీహరి

ముఖాంత చలన చిత్రము




దగ్గు
నివారించ
బడును

అతని గొంతు నొప్పిగా నుండి గుండెల్లో బాధగా నుండెను అతనేమిచెయ్యాలి? గొంతు మరియు గుండె బిళ్లలైన పెప్స్ పీసాకోసం అతను మందుల వ్యాపారి వద్దకు వెళ్లెను. అతను ఈ రుచియైన పెప్స్ బిళ్లలను చప్పరించ నారంభించాడు. నివారణ అద్భుతం. అందలి శమనకర ఆవిరులు క్రిములను చంపి త్వరలో నొప్పిని పోగొట్టెను. గొంతు మరియు గుండె బిళ్లలైన పెప్స్ అతని గొంతు నొప్పిని అతి వేగంగా నివారించినవి.

# పెప్స్

(గొంతు మరియు గుండె బిళ్లలు, దగ్గులు, రొమ్ము పడిశె)
ములు, గొంతు నొప్పులు, జలుబులకు.

FPY-53 A TEL

ఏజెంట్లు: దాదా & కంపెనీ, ౮౮, సైనప్ప నాయక్ వీధి, మద్రాసు — ౧.

# ఏది మంచి శకునం?

రావు ముగ్గగా తిరిగి ఆ టంతోటే శ్యామలాంబ నవ్వి: "సరే లెండి... అసలేం జరిగింద"ని తిరిగి అడిగింది.

"ఇంక జరగటానికేం వుంది? పుత్ర వాడ్ని చూట్టం, నారాయణ మూర్తిగారితో. సూర్యప్రకాశంగారి సమక్షంలో మంచి చెడా మాట్లాడటం జరిగిపోయింది. కట్నకానుకలూ: లాంఛనాలూ కూడా తేల్చుకొన్నాం. అయిదు వేల నూటపదహార్లు కట్నంగాయిచ్చి అయిదురోజుల పెళ్ళి చేస్తారట. ఇతర లాంఛనాలతో బాటు ఆడపడుచులకు వేయినూటపదహార్లు ముట్టచెప్పాలిట. నేనాటన్నిటికీ అంగీకరించాను. మంచితనానికి — వాళ్ళు తిరిగి మరోమారు రమ్మన్నారు కనుక రేపు బుధవారం వెళ్ళి వాళ్ళను తీసుకు రావాలి. ఆ వేళ బాగుంది కాబట్టే — వాళ్ళు మన అమ్మాయిని చూట్టంతోటే వంటనే తాంబూలాలు పుచ్చుకోవటమే"

"వాళ్ళను అమ్మాయి నచ్చిందా" భర్త మాటల కడ్డువచ్చిన శ్యామలాంబ ముసి ముసి నవ్వింది

"మనకు వాళ్ళమీద అభిప్రాయం యేర్పడ్డటుగానే మన అమ్మాయిమీదా వాళ్ళకసలు అభిప్రాయం యేర్పడవుంటుంది. లేకుంటే అంత తేలికగా దారికవస్తారా? సూర్యప్రకాశంగా రసలు పిల్లను చూడాల్సిన అవసరమే లేదన్నాడు కానీ నేనే మాననన్నాను. బహుశా వాళ్ళు కూడా నిడదవోలు ప్లాటుఫారం మీద మన అమ్మాయిని చూసి తృప్తిపడి ఉంటారు. రేపు బుధవారం చూపుల తంతుకు మాత్రం."

"బాగుందండీ"... శ్యామలాంబ తిరిగి నవ్వింది.

విశేషాలు చెప్పటం పూర్తవటంతోటే శ్రీహరిరావు దృష్టి—తన కుర్చీకి పక్కగా పెట్టుకొన్న పొట్లాల మీదకు వెళ్ళింది." అరే... ఈ గొడవలో మరచిపోయాను... ప్రొద్దుట నాకు శకునం వచ్చిన ఆ అమ్మాయేది" అడిగాడతను.

"ఆ అమ్మాయి వాళ్ళింట్లో వుంటుంది. ఇంతకీ ఆ అమ్మాయికి మిఠాయిపొట్లమూ లంచం? ఈ మాత్రం తాయారమ్మకు సరిపోతుందా? నన్ను యాగీచేసి యదూ?"— శ్యామలాంబ నవ్వుతూ అనగా,

'రేపు సంబంధం నిశ్చయమైన వెంటనే పెద్ద బహుమతీ ముట్ట చెబుదాంలే! ప్రస్తుతానికి బహుమానం యిచ్చిరా"—అంటూ శ్రీహరిరావు పొట్లాన్ని యిచ్చాడు.

శ్యామలాంబ తహతహలాడి బయలుదేరివచ్చింది. మర్నాడు మధ్యాహ్నం.. రెండు గంటలవేళ శ్యామలాంబగారింటికి శ్రీలక్ష్మితో తాయా-రమ్మ కాలక్షేపానికని వచ్చింది. ఆమె శ్యామలాంబ అదృష్టం! సమయానికి శ్రీహరి రావు ఇంట్లో లేడు. రాధిక కూడా తమ్ముణ్ణి ఎత్తి పెట్టుకొని ప్రక్కయింటికి వెళ్ళింది. నడవలో చాపవేసుకొని ఆ స్త్రీ ద్వయం కబుర్లు తీరుబడిగా ప్రారంభించారు. సమయాన్ని పురస్కరించుకొని శ్యామలాంబ అంది: "మీ అమ్మాయి శకునం మీద నాకూ నమ్మకం కుదురుతూందండోయ్! మా అమ్మాయికి సంబంధం నిశ్చయం అయినట్లే. రేపు బుధవారం వాళ్ళు తాంబూలాలు పుచ్చుకోటానికి రాబోతున్నారు" అని ఆమె ఆ మాటలు పూర్తి చేయబోతూండగానే తాయారమ్మ "అందుకనే నేమిటి ఆమెతాయి పొల్లం బహుమానం..." అంది విసురుగా.

శ్యామలాంబ, తాయారమ్మ తత్వం బాగా గ్రహించినదవటంవల్ల ఆ ప్రశ్న జే మీ అమ్మాయికో ఘనుక్కాను బహుమతీ... అంది.

ఆ మాటలతో తాయారమ్మ తన స్వంత ...చ్చిపాయింపు గంటం మొదలుపెట్టింది. 'గొప్ప చెప్పుకోటం కాదు కాని అక్కయ్యగారూ! మా శ్రీలక్ష్మి శకునం చాలామంచిది. నా నేను చెప్పుతుంటే ... చూడాలి శకున మహాత్మ్యంగురించి చెప్పుకొన్నట్లవుతుంది కానండి... మేం విజయవాడలో ఎన్నాంతకాలం యేం జరిగేదనుకున్నారూ! మేం వుండేవీధిలో నే వెంకట్రామయ్య అనే స్టెయిన్ లెస్ స్టీలు వ్యాపారస్తుండేవాడు. అతను వ్యాపారం కూడా - మేం ఆ పేటలో ప్రవేశించిన తిరువాతే ప్రారంభించాడు. అమ్మాయి శకునం మీద అతనే నమ్మకం వ్యాపారం ప్రారంభించిన మొదటి రోజున ఫలించింది! ఆ నాటి నుంచీ-అతను కొట్టుకు వెళ్ళటానికి బయలుదేరుతూ శకునంకోసం మా శ్రీలక్ష్మికి కబురు పంపించేవాడు. ఒక వేళ అది ఆట, పాటల్లోపడి యెక్కడకైనా వెళ్ళినా వచ్చేదాకా యెదురు చూసేవాడు. అందువల్లే అయినారు పేరుతో వ్యాపారం ప్రారంభించిన అతగాడు...కొద్ది కాలంలో విభవం ఆర్జించాడు. ఇప్పుడు నా యింట్లో వున్న వాలు గయిదు వందల రూపాయల పైయినులెస్ సలు సామాను అతడిచ్చిందే! అదంతా అమ్మాయి శకునాలను బట్టి మహిమం! మా అమ్మాయి మొగ్గ ... కూడా అతను ... చుకూ! మేం మా నాగి నోకరి ... పూరు వచ్చేశాం కానీ-యీలా మేం రావటం అతడే కేమాత్రం యిష్టం లేదు. మేం విజయవాడనుంచి బయలుదేరి వస్తూంటే యేం జరిగిందో తెలుసునా? ఎవరో ఆపు...ను గోల్లొప్రతున్నట్లుగా కళ్ళనీళ్ళు పెట్టుకొని ఆ వెంకట్రామయ్య ... వచ్చాడు. మీద బర్కెట్... నమర్చిన కళ్ళు తుడుచుకుంటూ: "పంతులుగారూ! మీ అమ్మాయి శకునబల్లనే నేయింతటివాడినయ్యాను. పోనీ మీరిక్కడే వుండిపోకూడదూ? శ్రీలక్ష్మి శకునంవంటిది-తిరిగి నాకు లభిస్తుందా? ప్రతీ నెలలోనూ ఓ వంద రూపాయలు ముట చెబుతూంటాను"—అని ప్రాధేయపూర్వకంగా కోరాడు. వంద రూపాయల ఆదాయం మా కేమినంగా పరిపోతుం? "బతుకు తెరువుకోసం-వెళ్ళటం తప్పద"ని భారంగా అతనికి నచ్చచెప్పి... యీలా వచ్చేశాం... మేం వచ్చినప్పటి


సౌందర్యపు రహస్యమును తెలుసుకొంటోంది...

వయస్సులో చిన్నదైనా సౌందర్యముగా కనబడుటకు, కేశములను సొగసుగా కనపడేలా ఉంచుకొనుటలోని రహస్యమును తెలుసుకొనుటకు ఆమె కుతూహల పడుతోంది. తాతా వారి పెర్‌ఫ్యూమ్డ్ కోకొనట్ హెయిర్ ఆయిల్‌ను వాడమని ఆమెకు చెప్పండి. గత ఇరవైఐదు సంవత్సరములలో తల్లులు వారి ఆడపిల్లలకు యిస్తూన్న సలహా కూడ యిదే. ఆహ్లాదకరమైన పూల పరిమళముగల యీ శుద్ధమైన కొబ్బరి నూనె కేశముల కుదుళ్లకు పోషణ విస్తుంది. కేశములను ఆకర్షణీయముగా కనపడేలా చేస్తుంది!




తాతావారి
సుగంధిత
కోకొనట్
హెయిర్ ఆయిల్



ది తాతా ఆయిల్ మిల్స్ కంపెనీ లిమిటెడ్

# ★ ఏది ఘన విశేషం? ★

నుంచి వ్యవహారం అంత బాగుంటం లేదంట! అతడు తరుచుగా వుత్తరాల్లో ఆ సంగతి వ్రాస్తూంటాడు..."

"మీ శ్రీలక్ష్మికి శకునంలో అంత విశేషం వుందన్న మాట"—అంది శ్యామలాంబ ఆవేశంగా!

'మీరిలా మాటలతో దాటేస్తే లాభం లేదండోయ్! మీరు కోరుతున్న సంబంధం నిశ్చయం అవబోతున్నప్పుడు—మేం కోరుతున్న బహుమానం కూడా యివ్వాలి... తెలిసిందా! మా శ్రీలక్ష్మికి ఓ కాసు బంగారం కొని యివ్వండి ఏం...?"-ముసి ముసి నవ్వుతూ తాయారమ్మ అసలు విషయం బయటపెట్టేశాంతో లే, చిరునవ్వు మున్న మనస్సుతో "ఇది నే కోరుతున్న సంబంధం కాదండోయ్! మా వారికి నచ్చిన సంబంధం... ఏమయినా బాధలేదు. ముందు తాంబూలాలు పుచ్చుకోనివ్వండి... రేపు బుధవారం మీ అమ్మాయిని మళ్ళీ శకునానికి పంపించాలి సుమా......" అని అడిగింది శ్యామలాంబ.

"బహుమానం వచ్చేటప్పుడు దానికే"—తయారమ్మ నవ్వుతూండగా శ్రీహరిరావు గుమ్మం యెక్కాడు. అంతటితో ఆవిడ హడావిడిగా నిష్క్రమించింది.

* * *

బుధవారం రానేవచ్చింది...

అనుకున్న ప్రకారం శ్రీహరిరావు యిదివరలో అనుకున్న ప్రకారంగా పెళ్లి పెద్దల్ని తీసుకురావటానికి తాడేపల్లిగూడెం బయలుదేరాడు. కాలకృత్యాలూ—వేషభాషలూ పూర్తిచేసుకొని స్టేషనుకు వెళ్ళటానికి అతడు హడావిడి పడుతూండగా శ్యామలాంబ శ్రీలక్ష్మి రాక కోసం యెదురుచూస్తోంది. క్రిందటిదినమే తాయారమ్మకా సంగతి తెలియచేసినా—జాప్యం యెందుకు జరుగుతున్నదో శ్యామలాంబకు తెలియలేదు. తాయారమ్మ కోరిక ఆమె భర్తకు తెలియచేసిందికూడా!

శ్రీహరిరావు "బండి ప్రక్క స్టేషనులో కూసింది" అని కసురుకోవటంతో శ్యామలాంబ వడిగా తాయారమ్మగారింటికి వెడ‌ చింది. అప్పటికే శ్రీలక్ష్మికి తెములలేదు. "అవలే! మా అమ్మాయికి జ్వరంగా వుంది అక్కయ్యగారూ! ఏ దిష్టి తగిలిందో కాని రాత్రి అన్నం తినలేదు; నిద్రలేదు. మీ మాట తీసివేయలేక ఇప్పుడే నిద్రలేపాను...శకునాలయితేమట్టుకు యెవరికిపడితే వాళ్ళకు వెడతామటండీ?..." ఈలా తాయారమ్మ తనసొద చెప్పబోతూంటే.

"చెల్లెలుగారూ! మీ గోడవ వినటానికిప్పుడు నాకు తీరికలేదు. అవతల బండికి టయిం అయిందిట ప్రక్క స్టేషనులో కూత వినపడింది. ఆయన హడావిడి చేస్తున్నారు. కొంచెం తొందరగా" అని ప్రాధేయపూర్వకంగా కోరింది శ్యామలాంబ.

ఏదో ఘనకార్యం చేస్తున్నట్లుగా ముఖం పెట్టి, ఎలాగయితేనేం మళ్ళా అయిదునిముషాలకు శ్రీలక్ష్మికి నంగనాగుస్తులు, అలంకరణా చేసి, ముఖాన యింత బొట్టు పెట్టి 'అక్కయ్యగారూ! బహుమానం సంగతి మరచిపోకండిసుమా"అంటూ పంపించింది తాయారమ్మ! కానీ ఫలితం దక్కలేదు! ఈ లోగానే బండి వూరు చేరుతున్నట్లుగా శ్రీహరిరావు కూతవిని—ఆవెంటనే—దూరపు దారిఅయిన కుడివైపునుంచి తాయారమ్మ శకునాలకూతురు శ్రీలక్ష్మి ఎదురువస్తున్నా నిర్లక్ష్యంచేసి స్టేషనుకు దగ్గరదారిఅయిన తమ యింటి యెడంవైపునుంచి బంట్రోతు వీరాస్వామికూతురు నాగిని పేడతట్టతో, చిరిగిన బట్టలతో, నవ్వుతూ వస్తున్నా లక్ష్యంగా ముందుకు సాగిపోయాడు! శ్యామలాంబ "ఆగండి! ఆగండి..." శ్రీలక్ష్మి యెదురు వస్తోంది" అని వెనకనుంచి కేకలువేసింది. కాని శ్రీహరిరావు వినిపించుకోన్నదిలేదు.

శ్యామలాంబ యింటిముందుకు వచ్చి, విసురుగా నాగిని వంకచూసి: "సమయానికి నువ్వెక్కడ తయారయ్యావే"—అంది. నాగిని చిరిడి ముక్కు తుడుచుకుంటూ: "మా అమ్మ... పేడ ఏరుకు రమ్మందండం"టూ, నవ్వుకుంటూ ముందుకు సాగిపోయింది!

ఇంట్లో పనులు ఒకదాని తరువాత ఒకటి జరిగిపోతున్నా—శ్యామలాంబ మనస్సు—లో యేదో దిగులు ప్రవేశించింది! నాగిని శకునంగా రావటం ఆమె మనస్సును పిల్చి, పిప్పి చేస్తోంది.

* * *

మధ్యాహ్నం రెండుగంటలవేళ...

పరాధీనంగా మనస్సు వుండగా నే—భర్త చేసిన సూచనప్రకారం, వచ్చే పెళ్ళివారికి పెట్టడానికి శ్యామలాంబ మైసూర్‌పాక్, కారపుబూంది తయారుచేసింది; ఇల్లంతా శుభ్రంగా సవరించింది. ఆ తరువాత రాధికను వసారలో కూర్చొని జడవేస్తూండగా—తాయారమ్మ, శ్రీలక్ష్మితో అక్కడికి వచ్చింది. ఏ కారణం చేతనో ఆమె ముఖంలో కళాకాంతులు లేవు!

"రండి! చెల్లెలుగారూ! చివరకు అనుకున్నంతా అయింది! ఆ యిద్దరు కుర్రవాళ్ళల్లో యే వొకళ్ళు అల్లుళ్ళయినా చాలునని మురిసిపోయాను. శ్రీలక్ష్మి శకునంమీద గురివుంచుకొన్నా... కానీ"—శ్యామలాంబ బాధగా తాయారమ్మ కేసి చూసింది.

'ఆ.. నాగిని పేడతట్టతో.. ఆ ముండ యెదుర్తో శకునం వచ్చిందటగా... నేనప్పుడే అనుకొన్నాను"—అంది దుగ్ధగా తాయారమ్మ.

"దేనికయినా అదృష్టం వుండాలికదండీ! కాసు బంగారం యిప్పించడానికి మా వారిని వొప్పించానుకూడా—కాని యిలా అయింది! (పొద్దుటనుంచి నా మనస్సు తిన్నగా లేదు...ఏమిటో మాట్లాడు

55 వ పేజీచూడండి)

అన్ని కాలములలోను

ప్రతి దినము




సేవించండి.

దీనిని సోడా, చల్లని పాలుతో కలిపి తీసుకొనవచ్చును.

మీ ఆరోగ్యమును. జీర్ణశక్తిని. బలమును పెంచు రుచికరమైన పానీయము.

ఇండియా క్యానింగ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, విజయవాడ.

—NVKR

# ★ ఏది మంచి శకునం? ★

(37-వ పేజీ తరువాయి)

తున్నాను కానీ...బుర్ర పని చెయ్యటం లేదు..."

"మా అదృష్టం చూడండి...పసుపూ కుంకుమలతో వెళ్ళిన అమ్మాయి ఆలస్యంగా యెందుకు రావాలి?"— అంది తాయారమ్మ. ఇలాగే వాళ్ళమధ్య సాయంకాలం అయిదుగంటలవరకూ మాటలు దొర్లాయి.

*          *          *

ఇప్పటికే పొడుగయిన యీ కథను మరి పొడిగించటం సబబు కాదనుకుంటాను... చీకటి పడింది...

దీపాలు వెలిగించారు. రాత్రి ఏడుగంటలయింది. అంత్రక్రితమే వంట పూర్తిచేసుకొన్నా-వ్యథతో కృంగిపోతున్న శ్యామలాంబ భర్తరాకకోసం-ఆశతో వీధిగుమ్మంలో నిల్చుని ఎదురు చూస్తోంది.

రాధిక పడకలో-పుస్తకం చదువుకుంటోంది. ఇదివరలో అనుకున్నప్రకారం శ్రీహరిరావు ఆ సాయంకాలం అయిదుగంటలకు వచ్చే ప్యాసింజరుకే రావాల్సింది; కానీ రాలేదు.

గోడ గడియారం అరగంట కొట్టింది.

శ్యామలాంబ మనస్సు మరోసారి చివుక్కుమంది.

సుమారు వంద గజాలదూరంలో బరువు సంచితో-వంటరిగా-అడుగులు లెక్కపెట్టుకుంటూవస్తున్న భర్త శ్యామలాంబకు కనిపించాడు! వాళ్ళేరీ? తాంబూలాలు పుచ్చుకొటానికి వస్తానన్నారే! రావటం లేదన్న మాట! అంతే-తాను ప్రొద్దుటబట్టీ బాధపడుతున్నట్లుగానే అయిందన్న మాట! సంబంధం సర్వనాశనం అయిందన్న మాట! ఒక మూల బంగారంవంటి శ్రీలక్ష్మి శకునంగా వస్తున్నప్పుడు-ఆయన ఆ నాగినిని చూచి అడ్డదాగని యెందుకుపడుగతాలి? ఆ రైలు అంత హడావిడిగా యెందుకు రావాలి?...ఈలా అనుకుంటూ శ్యామలాంబ కృంగిపోయింది.

అప్పటికి శ్రీహరిరావు వీధిలోకివచ్చాడు. నీళ్లుకారిపోయివున్న మనస్సుతో దచ్చిపడి: "వాళ్ళేరీ"-అని అడిగింది శ్యామలాంబ!

"వాళ్లెందుకు వస్తారూ?..." విసురుగా అన్న శ్రీహరిరావు ఓ నిముషం ఆగి, "అన్నట్లు ప్రొద్దుట నాకు శకునంవచ్చింది"-నాగిని కాదూ-" అని అడిగాడు!

"ఊ...ఎవరయితేంలెండి... మన అదృష్టం యిలా వున్నప్పుడు..." బాధతో ఆమె యేమిటో అనబోయింది, కానీ "యిప్పుడే వస్తా" అంటూ, చేతిసంచీ భార్యకిచ్చి శ్రీహరి బంట్రోతు వీరాస్వామి యింటికి వెళ్ళితిరిగివచ్చాడు.....శ్యామలాంబ వాటిని తీసి చూసింది కానీ అసలే మీ అర్థం కాలేదు.

అయిదునిముషాల అనంతరం — శ్రీహరిరావు, కాళ్ళూ చేతులూ కడుక్కుని, తుండుతో కాళ్ళు తుడుచుకుంటూండగా "బాబయ్యా!" అంటూ వీరాస్వామి బయటనుంచి కేక వేశాడు!

"వీరాస్వామీ...వచ్చావా...మీ అమ్మాయికూడా వచ్చిందా...సరే....లోపలకు రండి" అని పిలిచాడు శ్రీహరిరావు తాను తెచ్చిన సంచీదగ్గర పెట్టుకుని కుర్చీలోకూర్చుంటూ.

ప్రొద్దుటనుంచీ, ఒకే దృష్టిలో వున్న శ్యామలాంబనడవలో నిల్చునే, యింతవరకూ భర్తనుంచి యేమీ తెలుసుకోలేకపోవటంవల్ల—అయోమయంగా లోపలవచ్చిన వాళ్ళకేసి చూసింది.

వీరాస్వామీ, నాగినీ చేతులుకట్టుకు అతనికి దగ్గరగా నిల్చున్నారు.

"ఏంబాబయ్యా! నన్ను పిలిచారని"— అతగాడనగా, శ్రీహరిరావు ముసి ముసి నవ్వుతూ; ప్రొద్దుటనే తాడేపల్లిగూడెం ఓ పనిమీద వెడుతూంటే-మీ అమ్మాయి పేడతట్టతో నవ్వుతూ శకునంవచ్చింది వీరాస్వామీ...బండి సేపటికు రావటంవల్ల హడావుడిగా అదారినే నే పరుగెత్తాను;" అన్నాడు!

"పొరపాటయిపోయింది బాబయ్యా"! మా నాగినిముండకు-మంచీ చెడ్డా తెల్దు! లేకుంటే నవ్వుకుంటూ అదేంగూడు వస్తుందా?..." ఏదో అపరాధంచేసిన ధోరణిలో వీరాస్వామి అంటూంటే...

'అది కాదు వీరాస్వామీ...నా పని చక్కగా జరిగిపోయింది. అందుకే-మిమ్మల్ని పిలిపించింది...ఇదిగో యిదినీకు జామారు. ఇది మీ ఆవిడకు చీర...యిది...మీ అమ్మాయికి ప్రత్యేకం. ఈ లెక్కతీసుకొని మీ అమ్మాయికి ఓ కాసు బంగారం కొని ఏదైనా వస్తువు చేయించి పెట్టు-" అన్నాడు శ్రీహరిరావు ఆ వస్తువులను, సంచీలోంచి తీసి, లెక్కతో సహా యిచ్చి.

"ఇదేమిటి బాబయ్యా!"-అని వీరాస్వామి తెల, తెలబోతూంటే "మీకుగాని మతిపోలేదుకదా..." అంది శ్యామలాంబ అర్థంకాని పరిస్థితిలో! రాధి కాయిదంతా చూస్తోంది కానీ-దానికి ఏమీ తెలియటం లేదు.

"మతి బాగానేవుంది..." మరి వెళ్ళిరా వీరాస్వామీ ... ..." శ్రీహరిరావిలా అనటం తడవుగా—

"అంతా తమ దయ" — అంటూ వీరాస్వామి, కూతురితో, వస్తువులతో నమస్కారంచేసి నిష్క్రమించాడు.

శ్రీహరిరావు యిప్పుడు ప్రశాంతంగా భార్యకేసి, కూతురివైపూ చూశాడు.

"మీ ధోరణి నాకేం నచ్చటంలేదు ... అసలక్కడ యేం జరిగింది? వాళ్ళేరీ? ఇప్పుడు చేసిందమిటి? ... అనవసరంగా నా మనస్సును క్షోభ పెట్టకండి" — అంది శ్యామలాంబ ప్రాధేయపూర్వకంగా భర్త కళ్ళల్లోకి చూస్తూ.

"వచ్చటానికేం వుంది? నారాయణమూర్తిగారి సంబంధం ... అంటే శ్రీలక్ష్మి శకునం వచ్చిన సంబంధం తప్పిపోయింది. పదివేలు కట్నం కావాలంటూ వాళ్ళు మాట తప్పించారు. పెద్దవాడయినా—నారాయణమూర్తిగారు బుద్ధిలేకుండా ప్రవర్తించాడు"

"మరి యింతా యేమిటి?"

'ఇది ఈ వేళ నాగిని శకునం వచ్చిన సంబంధం...నువ్వు కోరుకున్న కోలముఖం రాఘవరావే మన అల్లుడవుతున్నాడు! చూడు మన అదృష్టం! నే కోరటం తడవుగా—సూర్యప్రకాశంగారంగీకరించి—కానీ అయినా కట్నం అవసరం లేదన్నాడు. రాఘవరావు పిల్లను చూచినట్లుగా మాట్లాడి నచ్చిందన్నాడు. తాంబూలాలు కూడా పుచ్చుకొన్నాం. మరి లోటేంవుంది? ముహూర్తంకూడా కొద్ది రోజుల్లోనే! ఇంతకీ యే శకునం మంచిదంటావ్? ఏరి కోరి తెప్పించుకొని—అభాసు చేసుకొన్న శకునాల శ్రీలక్ష్మి శకునమా? లేక అనుకోకుండా నవ్వు ముఖంతో వచ్చి—ముఖ్యంగా నీకు నచ్చిన సంబంధం చేకూర్చిన నాగినిదా?"... శ్రీహరిరావు భార్యకేసి చూశాడు.

శ్యామలాంబ వికసితవదనంతో: "ఏమిటీ! కోలముఖం రాఘవరావే మన అల్లుడయ్యాడా? ఎంత చక్కటి మాట! తాంబూలాలు కూడా పుచ్చుకున్నారూ? అయితే శ్రీలక్ష్మిది ఓ శకునమే...నాగినిదే మంచిది" అంది ఆ వేశం మాటల్లో చూపిస్తూ. "అందుకే నాగిని వాళ్ళకా బహుమానాలు" — అన్నాడు శ్రీహరిరావు చిరునవ్వు వొలకపోస్తున్న కూతురువైపు చూస్తూ!

* కుమారి మాత్రలు *



బహిష్టు సమయంలో అనేక బాధలు పడే స్త్రీలకుబాధలన్నీ తొలగించును సాదా: రు. 3 స్పెషల్: రు. 5 అదనపు స్పెషల్: 8/- ఇంగ్లీసు నే వ్రాయండి.

J. DEEVEE & Co (M-I) CALCUTTA-40